తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
23 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :

# కలిసికట్టుగా ఉందాం..!

## బీఆర్ఎస్‌ని బొందా పెడుదాం



- బుద్దారం రిజర్వాయర్ ఏర్పాటులో అందరికీ న్యాయం చేయడమే నా లక్ష్యం
- పదేళ్ల బిఆరెస్ పాలనలో ఎవరిని పట్టించుకోలేదు
- నాలుగు నెలల్లో ఇచ్చిన హామీలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు భారీగా కొనసాగుతున్నాయి. సోమవారం చేపట్టిన చేరికల కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు సత్య శీలా రెడ్డి అచ్యుత రామారావు ఆధ్వర్యంలో జంప్లతాండ, బుద్ధారం గ్రామాలకు చెందిన ఎంపీటీసీ విష్ణు శ్రీదేవి, మాజీ సర్పంచ్ మాజీ వార్డు సభ్యులతో పాటు దాదాపు 150 మంది బిఅరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని ఇందిరమ్మ కాలం నుంచి నిరుపేదలైన గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టిందని ఆయన అన్నారు. మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేయాలని కలిసికట్టుగా ఒక్కతాటిపై ఉంటే అభివృద్ధి అనేది నిరాటంకంగా కొనసాగుతుందని అందరు కలిసికట్టుగా ఆయన సూచించారు.బుద్ధారం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు, కోల్పోతున్న రైతుల వివరాలను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డితో మాట్లాడాలని ఎక్కడ ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరికీ సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుద్ధారం, అనుబంధ తండాలలో ఎలాంటి సమస్యలు ఉన్న గుర్తించి వెంటనే పరిష్కరించుకుందామని ఆయన అన్నారు.

మిగతా5లో

# ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి గద్వాలకు డీకే అరుణ చేసిందేమీ లేదు

- గద్వాల నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది
- గద్వాలలో నా ఓటమికి డీకే అరుణనే కారణం
- డీకే అరుణ ఓటమే లక్ష్యంగా పనిచేస్తా
- గద్వాల జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

గద్వాలలో బిజెపి పార్టీ అసెంబ్లీ అభ్యర్థిగా ఓ బీసీ బిడ్డను పోటీ చేయించి బలి చేసి తన అల్లుడైన బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గెలుపుకు డీకే అరుణ కృషి చేసిందని గద్వాల జడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో 'జనం సాక్షితో మాట్లాడుతూ డీకే అరుణ కేవలం తన స్వలాభం కోసమే రాజకీయం చేస్తుందని, మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి గద్వాలకు ఆమె చేసింది ఏమీ లేదన్నారు. 5లో..

# జిల్లా వ్యాప్తంగా 7,65,600/-నగదు సీజ్

## జిల్లా ఎస్పీ రీతిరాజ్



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

లోక్ సభ ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్‌ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో సోమవారం ఏలాంటి రశీదు లేని 7,65,600/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటికి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గట్టు కేంద్రములో చేపట్టిన వాహనాల తనిఖీల్లో 4 లక్షలు, బల్గేరా చెక్ పోస్టు దగ్గర చేపట్టిన వాహన తనిఖీల్లో 2 లక్షల 50 వేలు అలాగే ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్ పోస్టు దగ్గర చేపట్టినా వాహన తనిఖీలలో ఒక వాహనంలో ఏలాంటి రశీదు లేని 58,100/-రూపాయలు, మరోక వాహనంలో 57,500/-రూపాయలను,మొత్తం 7,65,600/-గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.

# ప్రజా రంజక పాలనకే పట్టం కట్టాలి

- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి
- మల్లు రవి విజయం అభివృద్ధికి పునాది
- టిపిసిసి ప్రధాన కార్యదర్శి చారగొండ వెంకటేష్




**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 22(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ ఇటీవల రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రంలో కొనసాగిస్తున్న ప్రజా రంజక పాలనకు పట్టం కడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో నాగర్ కర్నూల్ స్థానం నుండి పోటీ చేస్తున్న మల్లు రవిని మూడు లక్షల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కుచుకుల్ల దామోదర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేదలు దళితులు గిరిజనులు అగ్రవర్ణాలలోని పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో

మిగతా5లో



## నూతన శ్రీ ఉభయ రామలింగేశ్వర దేవాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం రామాపురం గ్రామంలో శ్రీ ఉభయ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ఠ, ధ్వజస్తంభం ప్రతిష్ఠ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ వడ్డేపల్లి శ్రీనివాసులుని, యువజన నాయకులు అజయ్ కుమార్‌ని స్వగృహంలో రామాపురం గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు అందరూ కలిసి ఆహ్వానించడం జరిగిందనీ నిర్వాహకులు తెలిపారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

వనపర్తి జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయం ఆర్చి పక్కన 33వ వార్డుకు చెందిన నరేష్ అనారోగ్యంతో హైదరాబాదులో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పట్టణ బిజెపి అధ్యక్షులు బచ్చురాం, మాజీ కౌన్సిలర్ సీతారాములు, చిత్తారి ప్రభాకర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. పార్థివ దేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## దేశిటిక్యాల వార్డులోని వృద్ధులకు రెడ్ క్రాస్ సంచార వైద్య సేవలు

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 22(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నాగర్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నేడు నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోనీ దేశిటిక్యాల వృద్ధులకు సంచార వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా సెక్రటరీ రమేష్ రెడ్డి మాట్లాడుతూ, దేశిటిక్యాల వార్డులోని వృద్ధులకు నేడు వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని. ఈ క్యాంపులో 60 ఏళ్లకు పైబడిన 64 మంది వృద్ధులకు వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వృద్ధులందరికి మధుమేహం బిపి. పరీక్షలు నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. 64 మంది వృద్ధులకు హైపర్ టెన్షన్, డయాబెటిక్ మందులు మరియు మల్టీవిటమిన్, కాల్షియం టానికులు, కంటి చుక్కల మందులు అందించడం తో పాటు ఆరోగ్యపరంగా తీసుకోవలసిన పలు జాగ్రత్తలను తెలియజేశారు. ఈ క్యాంపులో జిల్లా యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, పర్యవేక్షణా అధికారి కేశవులు వైద్య సిబ్బంది చంద్ర కళ, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా పటిష్ట బందోబస్తు

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట జిల్లా బ్యూరో**

**ఏప్రిల్ 22(జనం సాక్షి):**

హనుమాన్ జయంతి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా జిల్లా ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపేట జిల్లా పరిధిలో మొత్తం 79 హనుమాన్ శోభాయాత్రలు నిర్వహించడం జరుగుతుందని అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలంత ప్రశాంత వాతావరణంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఎస్పీ తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర సంబంధించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. అవసరమైన



చోట ప్రధాన చౌరస్తాల్లో పోలీస్ పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ నుంచి మానిటర్ చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు. అలాగే సోషల్ మీడియాలో రూమర్లు పోస్ట్ చేసే వారిపై నిఘా ఉంచామన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా అనవసరమైన పోస్టులు చేసిన ఒకరిని కించపరిచే విధంగా సోషల్ మీడియాలో వైరల్ చేస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లా పరిధిలో సమస్యాత్మక ప్రాంతాలపై నిఘా ఉంచి, ర్యాలీ జరిగే సమయంలో వీడియో రికార్డింగ్ చేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. హనుమాన్ శోభాయాత్ర జరిగే సమయంలో ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని అని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన స్థలంలో విధులు నిర్వర్తిస్తూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హనుమాన్ జయంతి ర్యాలీ నిర్వహించే సమయంలో యువకులు సంయమనం పాటించాలని పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలి



### దివ్యాంగుల సంఘం జిల్లా కార్యదర్శి మొలగర పరశురాములు

**బిజినేపల్లి ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

దివ్యంగురాలిపై లైంగిక దాడి చేసిన ప్రభుత్వ ఉద్యోగిపైన పోలీసు ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సంఘం జిల్లా కార్యదర్శి మొలగర పరశురాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జిల్లా దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దివ్యాంగుల చట్టం 2016 ప్రకారం ఆ ప్రభుత్వ ఉద్యోగిని సస్పెండ్ చేయడమే కాకుండా అతన్ని సర్వీసు నుంచి పూర్తిగా తొలగించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ఇలాంటి దాడులుభవిష్యత్తులో జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగికి శిక్ష పడేంత వరకు బాధిత కుటుంబానికి అండగా దివ్యాంగుల మంత నిలుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎద్దుల వెంకటస్వామి, బింగి నరేష్, నిరంజన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారం జట్టి హనుమాన్



### నేడు జాతర మహోత్సవాలు

**నారాయణ పేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణ పేట జిల్లా మండలంలోని జాజాపూర్ లో వెలసిన జట్టి హనుమాన్ భక్తుల కొంగు బంగారంగా విరాజిల్లుతున్నాడు. జాతర ఉత్సవాలు ఈ నెల 23న ఘనంగా నిర్వహించేందుకు నిర్వాకులు ఏర్పాట్లు చేశారు. చరిత్ర లోని వెళితే నిజాం కాలంలో గ్రామంలోని పంచకట్టపై ప్రతిష్టించిన ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తొలగించారని పూర్వీ కులు చెబుతుంటారు. ఆదేచోట 1990లో ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు ఆలయం నిర్వహించి జట్టి హనుమాన్ ను ప్రతిష్టించి హనుమాన్ జన్మదినాన జాతర ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు. అయితే అప్పటి నుంచి స్వామివారు భక్తుల కోర్కెలు తీరుస్తూ భక్తుల కొంగుబంగారం గా ఇలవేల్పుగా విరాజిల్లుతూ పూజలు అందుకుంటున్నారు. ప్రధానంగా జాతర ఉత్సవాల్లో స్వామివారి ఆలయం ముందు నిర్వహించే యజ్ఞ హెరీమంలో సంతానం లేని భక్తులు కూర్చుంటే వచ్చే జారర నాటికి సంతానం ప్రాప్తిస్తున్నాదని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అలా సంతానం కలిగిన భక్తులు జాతర ఉత్సవాల్లో స్వామివారి ముందు తమ శిశువును బంగారం (బెల్లం)తో కానీ లడ్డుతో కానీ, నాణెలతో మొక్కుబడిగా తులాభారం నిర్వహించి స్వామివారి కి సమర్పిస్తారు. మంగళవారం స్వామివారి ఉత్సవాల సందర్భంగా స్వామివారి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించి యజ్ఞహెరీమం నిర్వహించిన అనంతరం తులాభారం కార్యక్రమం నిర్వహిస్తారు. ఆతరువాత ప్రసాద వితరణ, పెద్ద ఎత్తున అన్నదానం చేస్తారు. ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఉమ్మడి జిల్లా, కర్నాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి తులాభారం నిర్వహిస్తారు. ఉత్సవాలు ఈసారి నిర్వాహకులు ఆర్ ఎస్ ఎస్ కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేశారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

## నేడు పాలమూరులో ఎస్సీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం

**నారాయణపేట జిల్లా బ్యూరో**

**ఏప్రిల్ 22 (జనం సాక్షి):**



బిజెపి ఎస్సీ మోర్చా ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 23న మంగళ వారం పాలమూరు జిల్లా కేంద్రంలోని కాళి కాంబిక ఫంక్షన్ హాల్‌లో జరుగుతుందని నారాయణపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి.కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమ్మేళనానికి బిజెపి జాతీయ ఉపాధ్యక్షులు పాలమూరు పార్లమెంట్ అభ్యర్థి డి కే అరుణమ్మ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.విజయ్ కుమార్ ఇతర రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమ్మేళనానికి ఎస్సీలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

### మండల అధ్యక్షులు మిద్దె రాములు

**బిజినేపల్లి ఏప్రిల్ 22 (జనం సాక్షి)**



నేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు సోమవారం నాడు ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. దేశం ఆర్థికంగా ఉపాధి పరంగా అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. 10 సంవత్సరాల బిజెపి పాలనలో బడుగు బలహీన వర్గాలకు చేసింది ఏమీ లేదని అన్నారు. బహిరంగ సభకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని ఆయన తెలిపారు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో ఉన్న ఏడు నియోజకవర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# మరణించిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించిన జిల్లా ఎస్పీ

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

రోడ్డు ప్రమాదాలలో మరణించిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ రితిరాజ్ భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద 2,00,000/- రూపాయల ఆర్థికసాయాన్ని అందజేసారు. ఉండవల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజశేఖర్ 2020సంవత్సరం డిసెంబర్ నెలలో, రాజోలి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్ గౌడ్ 2021 సంవత్సరం జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్ గ్రేషియ క్రింద



ఒక్కొక్క కుటుంబానికి ఒక లక్ష రూపాయల చెక్ను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ సతీష్, సూపరింటెండెంట్ నాగేందర్, కానిస్టేబుల్ రాజశేఖర్ భార్య జానకమ్మ, కానిస్టేబుల్ శంకర్ గౌడ్ తల్లి తండ్రులు మునేశ్వరమ్మ, వెంకటన్న గౌడ్లు పాల్గొన్నారు.

# సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

## జిల్లా ఎస్పీ హర్షవర్ధన్

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

జిల్లా పోలీసు కార్యాలయములో ప్రజా దర్బార్లో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్కు తెలియజేసి అర్జీలను సమర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యదు దారులకు సత్వరమే న్యాయం చేయాలని ఆదేశించారు. సామాన్య ప్రజలకు పోలీసు అండగా ఉండాలని వారితో స్నేహభావంగా మేసులు కోవాలని ఎస్పీ పోలీసు అధికారులకు సూచించారు.



# ధ్వజస్తంభ ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మల్దకల్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఓబయ్య మనుమడు నాయికి మధు వ్యవసాయ పొలంలో నాలుగు శతాబ్దాలుగా పూజలు అందుకుంటున్న శరనోనిపల్లె శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ధ్వజస్తంభ, ప్రతిష్టాపన కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. సహస్రాధిక (1040) విగ్రహ ప్రతిష్టాపన జోషి రమేషాచారి ఆధ్వర్యంలో వేద పండితులు ప్రసన్న చారి, ప్రాణేశ్, శ్రవణ్, హర్ష ఆధ్వర్యంలో సోమవారం పూజలు చేశారు.మల్దకల్ గ్రామం మొదటిలో ఈ ప్రాంతంలోనే ఉండేదని ఇక్కడ బ్రాహ్మణ అగ్రహారం ఉండేదని అప్పట్లో శ్రీశేష దాసులు ఆంజనేయ స్వామి దగ్గర తపస్సు చేసినట్లు చరిత్ర చెబుతున్నది. ప్రతిష్టకు భక్తులు హాజరై విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, జడ్పీటిసి రాజశేఖర్, ధరూర్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ధరూర్ మండల పార్టీ అధ్యక్షుడు డిఆర్ విజయ్, మల్దకల్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, మాజీ సర్పంచ్ ప్రతాప్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అరుణమ్మ గెలుపు పాలమూరు అభివృద్ధికి మలుపు

**మక్తల్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కొత్త గార్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి తరపున పాలమూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న డీ.కే.అరుణమ్మను భారీ మెజారిటీతో గెలవాలని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడపగడపకు తిరుగుతూ బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. పాలమూరు ఎంపీ అభ్యర్థిని గెలిపించాల్సిన బాధ్యత మాన అందరిపైన ఉందని తెలిపారు. ప్రస్తుతం గ్రామస్థాయిలో ఉన్న ప్రతి అభివృద్ధి పనులు కేంద్ర ప్రభుత్వం నిధులేనని మరియు భారత్ రక్షణరంగా వ్యవస్థ దృఢంగా ఉండటానికి ముఖ్య కారణం మోడీ ప్రభుత్వం అని గ్రామ ప్రజలకు ఇంటింట తిరిగి ప్రచారం చేశారు. గత ప్రభుత్వాలు 60 సంవత్సరాలు చేయలేని పనులు 370 ఆర్టికల్, రామమందిర నిర్మాణం, త్రిబుల్ తలక్ వంటి కఠినమైన నిర్ణయాలను మోడీ ప్రభుత్వం కేవలం 10 సంవత్సరాలలో చేసి అమలుపరిచిందని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ రాజాగౌడ్, బిజెపి నాయకులు రమేష్, అంజి, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

**తూప్రాన్ ఏప్రిల్ 22(జనం సాక్షి):**

బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల ప్రభుత్వ పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకే బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. రోజున మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు శంకర్ గౌని సురేష్ గౌడ్ మరియు అతని అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో నర్సారెడ్డి ఆధ్వర్యంలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని అన్నారు, సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పనిచేస్తుందని మరో అడుగు ముందుకేసి త్వరలోనే రెండు లక్షల వరకు రుణమాఫీ చేసి రైతుల



సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకెళ్తమని తెలిపారు. జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకట చారి, లింగారెడ్డిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాగర్ దొడ్డి అంగన్వాడీలో గ్రాడ్యుయేషన్ డే స్కూల్ డే



**మల్దకల్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

మండల పరిధిలోని నాగర్ దొడ్డి గ్రామంలో 2వ అంగన్వాడి కేంద్రంలో సోమవారం ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ డే/స్కూల్ డేను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ మూడు మంచి ఆరు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడీ విద్యార్థులకు జాతీయ విద్యా హక్కు పాలసీ ప్రకారం అంగన్ వాడి కేంద్రాలలో కొత్త సిలబస్ ప్రకారం మంచి అలవాట్లను సంభాషణలు, ఆటలు, పాటలు, కథలు, శాస్త్రీయ పరిజ్ఞానం, సృజనాత్మకత వంటి అంశాలతో కొత్త సిలబస్ గురించి అవగాహన చేశారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రీస్కూల్ విద్యా ప్రాముఖ్యత మూడు నుంచి ఆరు సంవత్సరాల చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు తప్పకుండా పంపించడం వల్ల పిల్లలు శారీరక, మానసిక భావోద్వేగ, అభివృద్ధిలు పెద్ద కండరాల అభివృద్ధి చిన్న కండరాల అభివృద్ధి, కంటికి చేతికి సమన్వయం, ఈ పూర్వప్ అంగన్వాడీ కేంద్రాలలో 30 పిల్లలకు నర్సరీ,40పిల్లలకు ఎల్కేజీ ,50 పిల్లలకు యూకేజీ తరగతులను ప్రణాళిక ను అనుసరించి పాఠ్య బోధన జరుగుతుందని, అంగన్వాడి చిన్నారులకు సంవత్సరంలో మూడుసార్లు అభివృద్ధి సూచికలను అంగన్వాడీ టీచర్లు నిర్ధారించి, వారి అభ్యాసన మూలాలను అనుసరించి స్టార్స్ ఇచ్చి పిల్లలకు అసెస్మెంట్ చేయడం జరుగుతుందన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్ వనజాక్షి తన కేంద్రంలోని చిన్నారులతో ఈ సంవత్సరంలో నేర్చుకున్న కృత్యాలను ప్రదర్శింపచేశారు.ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలందరు ప్రత్యేక డ్రెస్ కోడ్లో మూల్యాంకన పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ వనజాక్షి, ఆయాలు సునందమ్మ, పద్మమ్మలు పాల్గొన్నారు.

# మూడవరోజు నాలుగు నామినేషన్లు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి తరపున ప్రతిపాదకులు శాంతయ్య యాదవ్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్కు సోమవారం మూడవ సెట్ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా సోమవారం కె రామలింగప్ప, స్వతంత్ర అభ్యర్థిగా ఎస్ సరోజనమ్మ రెండవ సెట్ను దాఖలు చేయగా, విదుతలై చిరుతైగల్ కచ్చి(విసికె) పార్టీ అభ్యర్థిగా కె.శంకర్ రెడ్డిలు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్కు సోమవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు.





## ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తేమ లేకుండా తీసుకురావాలి

### జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 22 (జనం సాక్షి):** వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు నాణ్యవంతంగా తేమ లేకుండా తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ రైతులకు తెలిపారు. సోమవారం కోస్గి మండల పరిధిలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. యాసంగిలో పండించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించేందుకు వచ్చే రైతులకు త్రాగునీరు, టెంట్ సౌకర్యం, గన్ని బ్యాగులు ఇతర వసతులు కల్పించాలన్నారు. రైతులు నాణ్యవంతంగా వరి ధాన్యం తీసుకువచ్చేలా చర్యలు తీసుకురావాలన్నారు.



## రాయికోడ్ గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

**మక్తల్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** నర్వ మండల పరిధిలోని రాయికోడు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు చలివేంద్రాన్ని ప్రారంభించాడు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు వేసవి నేపథ్యంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు దీన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దండు నర్సింలు, కందుకూరి ఆనందు, మ్యాతరి చేన్నప్ప, సిబ్బంది నరసింహులు గౌడ్, రుక్మొద్దీన్ ,రాములు, పంచాయతీ సెక్రటరీ గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

### శ్రీరంగాపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు యాదవ్

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** నేడే పార్లమెంటు ఎలక్షన్ లో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి నామినేషన్ వేయడం జరుగుతుంది. ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలో సాయంకాలం 3:00 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి మరియు భారీ బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# మోసపూరితమైన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను నమ్మొద్దు

### వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్22 (జనం సాక్షి)** మోసపూరితమైన బిఆరెస్, బీజేపీ మాటలను నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన మల్లు రవిని అఖండ మెజారిటీతో గెలిపించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం వనపర్తి పట్టణం నందిహిల్స్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన వనపర్తి పట్టణ వనపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కష్టపడి 25 రోజులు పని చేయండి మనం వేసే ఓటు మెజారిటీతో అవతల వాళ్ళ నామినేషన్ వేయాడానికి కూడా భయపడాలనీ నామినేషన్ వేయాలంటే ఒకసారి ఆలోచించుకోవాలనీ మేఘారెడ్డి అనే వ్యక్తి ప్రజలకు




సహాయం చేసిన వ్యక్తి గాని చేజాడి ఎవరి దగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే మీరు గుడి ఎక్కండి నేను కూడా గుడి ఎక్కుతాను, అలా అని ఆరోపణలు చేస్తే సహించేది లేదు. ఆత్మ అభిమానం లేనిచోట పార్టీ మారాను తప్ప డబ్బుల కోసం గానీ కాంట్రాక్టర్ల కోసం కానీ పార్టీ మారలేదు, ప్రజల బలం, ప్రజల అండదండలతో నాపై ఆత్మవిశ్వాసంతో ప్రజాల మనలను పొంది 1,07,000 ఓట్లతో నన్ను మీరు గెలిపించాను. గత పాలకులు ప్రజల సొమ్ము దోపిడీ చేసి 27 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ పెట్టి, వెళ్లిపోయారన్నారు. వనపర్తి చరిత్రకు ఉన్న పాలిటెక్నిక్ కాలేజీకి మరమ్మతుల కోసం 22 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అన్ని లెక్కలతో రాజీవ్ చౌక్ వస్తాం. కొడంగల్ తర్వాత వనపర్తి అంతం ఫండ్స్ తీసుకుని వస్తాను, బీద వర్గాలకు, మధ్య తరగతి కుటుంబాలకు, యువకులకు ఏమి కావాలో అన్ని తెలిసిన వ్యక్తిని, వనపర్తి అభివృద్ధి కొరకు ప్రతి వార్డు వెళ్లి అక్కడ ఉన్న సమస్యలను తెలుసుకొని, అధికారులతో సంబంధిత శాఖల వారితో మాట్లాడి, పరిష్కారం కోసం చర్యలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు,కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్

**చిన్నంబావి ఏప్రిల్ 22 (జనం సాక్షి)** చిన్నంబావి మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా మల్లు రవి నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయం లో నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. అలాగే వారితోపాటు రాష్ట్ర ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా హాజరవుతున్నారు. కాబట్టి కొల్లాపూర్ నియోజక వర్గం చిన్నంబావి మండలం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లాలని నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయం దగ్గర నామినేషన్ వేసిన అనంతరం బిజినపల్లి లో జరగబోయే జన జాతర భారీ బహిరంగ సభకు మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపుమేరకు చిన్నంబావి మండలంలోని అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, చిన్నంబావి మండల సింగల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ విద్యాసాగర్ రావు, కె ఎం ఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మందడి చిదంబ రెడ్డి,



మండల సీనియర్ నాయకులు నంది పుల్లారెడ్డి, ఈదన్న యాదవ్, సుధాకర్ నాయుడు, హనుమంతరావు, శ్రీనివాసులు, రామస్వామి యాదవ్, గంగారి శ్రీనివాసులు, జగదీష్, నరేష్, ప్రకాష్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు పరచని కాంగ్రెస్ పార్టీనీ కర్రుకాల్చి వాతపెట్టాలి



- అర్‌యస్ ప్రవీణ్ కుమార్‌కి మద్దతుగా ఎంపిపి ప్రచారం
- ఘనపూర్ మండల సమన్వయ కర్త నందిమల్ల అశోక్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 22 (జనం సాక్షి)** హామీలు అమలు పరచని కాంగ్రెస్ పార్టీనీ కర్రుకాల్చి వాతపెట్టాలని ఘనపూర్ మండల సమన్వయ కర్త నందిమల్ల అశోక్ అన్నారు. సోమవారం ఘనపూర్ మండలంలో బిఆర్‌బస్ పార్లమెంట్ అభ్యర్థి అర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కి అవకాశం ఇవ్వాలని సల్కలాపూర్, పర్వతాపూర్ గ్రామాలలో ప్రజలను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎంపిపి కృష్ణా నాయక్, సమన్వయ కర్త నందిమల్ల అశోక్, పార్టీ అధ్యక్షులు రాళ్ళ కృష్ణయ్య మాట్లాడుతూ ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీనీ నమ్మి మోసపోయామని ఈ సారి కెసిఆర్ కారు గుర్తుకు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సామ్య నాయక్, మన్నెంగౌడ్, ఆంజనేయులు గౌడ్, సర్పంచ్ నిర్మల సుదర్శన్, నాగిరెడ్డి, లోకయ్య, బాలస్వామి, మల్లేష్ గౌడ్, మల్లారెడ్డి, బాలయ్య, రాములు, వెంకటేష్, తార్యనాయక్, బాగన్న, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.



## వడదెబ్బనివారణకు అంబలి దివ్యఔషదం

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 22(జనం సాక్షి):** వేసవి కాలంలో వడ దెబ్బ బారిన పడకుండా ఉండేందుకు అంబలి దివ్య ఔషదంల పని చేస్తుందని ప్రముఖ శస్త్ర చికిత్స నిపుణులు విశ్వనాథ్ స్త్రీ వైద్య నిపుణురాలు గీత అన్నారు. సోమవారం గీత హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా అంబలి వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతు ఎండలు విపరీతంగా ఉండటం తో ఎక్కువ మొత్తంలో నీళ్లు సేవించాలని ముఖ్యంగా చిన్న పిల్లలు వృద్దులు బాలింతలు ఎండల్లో బయట తిరగరాదని ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున శరీరంలో నీటిశాతం తక్కువై బిపి తగ్గుతుందని నిమ్మరసం అంబలి ఓవరెస్ పౌడర్ సేవిస్తూ ఉండటం వలన వడ దెబ్బ తోపాటు విరోచనాల బారిన పడకుండా నివారించు కోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఫౌసిప్ భరత్, వివేక్, స్పందన, శిరీష, పిఆర్‌వో రాజేష్, అన్వార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాల విద్యార్థులు గురుకుల పాఠశాలలకు ఎంపిక

**మఖ్తల్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)** మక్తల్ మండలం పంచలింగాల గ్రామం ప్రాథమికోన్నత పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న నీలవేణి, అర్పిత విద్యార్థులు ఐదవ తరగతి గురుకుల పాఠశాల ప్రవేశాలకు ఎంపికై మక్తల్‌లోని సంగం బండ గురుకుల పాఠశాలలో సీటు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. భీమ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కర్ని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘువీర్ నామాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. భీమ్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుమిత్ర, పాఠశాల ఉపాధ్యాయులు కుమార్ ప్రహ్లద్, రాజు,జంగయ్య గ్రామస్తులు విద్యార్థులను అభినందించారు.



# ప్రజా రంజక పాలనకే పట్టం కట్టాలి

**మొదటి పేజీ తరువాయి..**

ఉన్న ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేయడం వల్లే నేడు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని సంక్షేమ పథకాలు మరింత వేగవంతంగా అందేందుకు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో డాక్టర్ మల్లు రవిని నాగర్ కర్నూల్ నుండి వంశీ చంద్ రెడ్డిని మహబూబ్ నగర్ నుండి గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ఏనాడూ కృషి చేయలేదని ఈ ప్రాంతంలో బిజెపి మరియు బిఆర్ఎస్ లకు ఓటు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. దళిత ఉపకులాల సమన్యాయం కోసం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణకు కృషి చేయడంతో పాటు భవిష్యత్తులో మాదిగలకు పెద్దపీట వేస్తామని స్పష్టంగా హామీ ఇవ్వడం జరిగిందని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో విద్వేషాలను పక్కనపెట్టి మాదిగ ఓట్లతో గట్టెక్కెందుకు చేస్తున్న కుట్రను తిప్పి కొట్టి ఆ పార్టీల భ్రమలను తొలగించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజినపల్లిలో భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరు కావడం జరుగుతుందని దానిని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ పార్లమెంట్ కన్వీనర్ పోలెభాస్కర్, కౌన్సిలర్ కొత్త శ్రీనివాసులు, నాయకులుజెట్టి వెంకటేష్, ఎరుకుల సంఘం నాయకులు కూరాకుల శ్రీనివాసులు మాట్లాడుతూ, మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని స్పష్టం చేశారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చేందుకు మల్లురవి ఎంతో కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మాల మాదిగల అంటూ తేడా లేదని మాదిగలను బంధుత్వం కలుపుకున్న చరిత్ర డాక్టర్ మల్లు రవికి ఉందని గుర్తు చేశారు. ఈ సమావేశంలో సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మిద్దె మల్లేష్ పార్లమెంటు కన్వీనర్ రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలు చెప్పి అధికారంలోకొచ్చిన కాంగ్రెస్‌కు ఓటు వెయకండి

## మన్నె శ్రీనివాసరెడ్డి



**ఆత్మకూరు ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

అబద్ధాలు చెప్పే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓట వేయొద్దని మహబూబ్నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు పట్టణంలో సాయి తిరుమల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధాల నిలయమని కేంద్రంలో మోడీ ప్రభుత్వం మోసకారి ప్రభుత్వమని ఆయన విమర్శించారు. గతంలో మోడీ ప్రతి పేదవాని బ్యాంకు ఖాతాల్లో 15 లక్షల రూపాయలు చేస్తామని మాట ఇచ్చి కేంద్రంలో అధికారంలో ఉండి మాట తప్పిన మోడీ తెలంగాణలో ఎలా ఓట్లు అడుగుతారని ఇలాంటి వారికి తెలంగాణలో ఉన్న ప్రతి ఓటరు ఓటుతో సమాధానం చెప్పాలని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలే ప్రజలు గుర్తించుకున్నారని తెలంగాణలో 12 ఎంపీ సీట్లను టిఆర్ఎస్ పార్టీ గెలుచుకుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, మక్తల్ నియోజకవర్గం ఇంచార్జి సలీం, ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, మాజీ ఎంపీపీ బంగారు శ్రీధర్ గౌడ్, వీరేశలింగం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎస్ఏ రాజు, టిఆర్ఎస్ అమరచింత మున్సిపల్ చైర్మన్ మంగమ్మ, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముదిరాజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్ల కురుమలు కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజకవర్గ కు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి తరపున సోమవారం గొల్ల కురుమల సహకార సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి , జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ కు ఒక సెట్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ సందర్భంగా గొల్ల కురుమల సహకార సంఘం చైర్మన్ శాంతయ్య యాదవ్ మాట్లాడుతూ గొల్ల కురుమల సంఘం కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతుగా పనిచేస్తుందని, ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా కురుమ, యాదవులకు తోడుగా ఉందనీ, గతంలో కాంగ్రెస్ హయాంలో కర్ణాటక రాష్ట్రంలో కురుమకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో అతి చిన్న వయసులో యాదవ సోదరులకు రాజ్యసభ సీటు ను కేటాయించిందనీ, గొర్ల కాపరులకు గొర్రెలు పంపిణీ చేస్తామని గత ప్రభుత్వం డీడీలు తీసుకొని మోసం చేసిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం డీడీలు కట్టిన వారందరికీ గొర్రెల పంపిణీ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. యాదవులకు పాడి పెంపకంలో 80 శాతం సబ్సిడీ వచ్చేటట్లు ముఖ్యమంత్రి దగ్గర స్పష్టమైన హామీ తీసుకున్నట్టు ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ ప్రజలు ఏ విధంగా అయితే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఇచ్చిన మెజార్టీ కంటే మరింత ఎక్కువ మెజార్టీతో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డిని పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, మక్తల్ నియోజకవర్గ నాయకులు రవికుమార్ యాదవ్, దేవరకద్ర తిరుపతయ్య యాదవ్, జడ్చర్ల అశోక్ యాదవ్, మహబూబ్నగర్ మాజీ జెడ్పిటిసి నరసింహులు యాదవ్, వెంకటాద్రి యాదవ్, కురువ నరేష్ యాదవ్, కురువ భీమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయండి

**శ్రీరంగాపూర్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

పార్లమెంటు ఎలక్షన్‌లో భాగంగా లినాగర్ కర్నూల్ పార్లమెంటు స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ మల్లు రవి మంగళవారం నాడు నామినేషన్ వేయడం జరుగుతుంది. ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లిరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిలి పాల్గొంటున్నారు. శ్రీరంగాపురం కాంగ్రెస్ ముఖ్య నాయకులు లిబీరం రాజశేఖర్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. నామినేషన్ కార్యక్రమం అనంతరం బిజినపల్లి మండల కేంద్రంలో మధ్యాహ్నం 3:00 గంటలకు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు లిబీరం రాజశేఖర్ రెడ్డి కొరారు.



# ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉండి గద్వాలకు డీకే అరుణ చేసిందేమీ లేదు

**మొదటి పేజీ తరువాయి..**

ఆ కుటుంబం అధికారంలో ఉన్నందుకే నియోజకవర్గం అన్ని రంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉందని ఆమె ఆరోపించారు. నేను ఆడబిడ్డను నన్ను అనరాన్ని మాటలు అంటున్నారు అంటూ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలను ఆమె ఖండించారు. ఒక బీసీ బిడ్డగా, మహిళగా గద్వాల అభివృద్ధికి కృషి చేస్తుంటే అభివృద్ధిని చూసి ఓర్వలేక నన్ను ఎమ్మెల్యేగా ఓడించేందుకు కుట్ర చేసిందన్నారు. గద్వాల జిల్లాలో వారు చేయని దందా లేదని, అక్కడ అన్ని ఖాళీ చేసి, ఇప్పుడు మహబూబ్ నగర్ కు వచ్చారని అన్నారు. గద్వాలలో తన ఓటమికి కారణమైన డీకే అరుణను పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించేందుకే తాను మహబూబ్ నగర్ రావాల్సి వచ్చిందన్నారు. ఆమె మహబూబ్ నగర్ ఎంపీగా గెలిస్తే మహబూబ్ నగర్ ను దోచుకుంటుందని ఆమె ఆరోపించారు. నా ఓటమికి కారణమైన డీకే అరుణను ఓడించడమే నా లక్ష్యమని ఆమె అన్నారు. గద్వాల నుండి ఓటును మహబూబ్నగర్‌కు మార్చుకుందని, తర్వాత మళ్లీ ఆమె హైదరాబాద్‌కు మార్చుకుంటుందని, ఈ ఎన్నికల తర్వాత డీకే అరుణ శకం ఇక ముగిసినట్టేనన్నారు. మహబూబ్ నగర్ ప్రజలు డీకే అరుణ కు ఓటు వేయవద్దని, ఆమెను ఓడించాలని ప్రజలను సరిత తిరుపతయ్య కోరారు. రాష్ట్ర అభివృద్ధి కోసం, మహబూబ్నగర్ అభివృద్ధి కోసం పాటుపడే కాంగ్రెస్‌కు ఓటు వేసి, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశం రెడ్డిని గెలిపించాలని ఆమె కోరారు.

# కలిసికట్టుగా ఉందాం

**మొదటి పేజీ తరువాయి..**

పదేళ్ల బిఅరెస్ పాలనలో కేవలం హామీలు ఇచ్చారు తప్ప ఎక్కడ అమలు చేయలేదని కమిషన్లు వచ్చే పనులపై దృష్టి సారించారు తప్ప గ్రామాల సమస్యలను గాలికి వదిలేసారని ఆయన అన్నారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి నిరుపేదల అభివృద్ధికి నడుము కట్టిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు నాయకులు సత్య శిలా రెడ్డి, స్థానిక నాయకుడు జాంప్లా నాయక్, చంద్రయ్య, పెంటరావు, కోటిరెడ్డి, కోదండం, శంకర్ నాయక్, నరేందర్ గౌడ్, మధుకర్, హామ్య నాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమైన చింతలరాయ స్వామి జాతర ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్22(జనం సాక్షి):**

నారాయణపేట మండలం, సింగారం గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ చింతలరాయ స్వామి జాతర ఉత్సవాలు సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభమయ్యాయి.మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆలయ అర్చకులు వెంకొబాచారి ఇంటి నుంచి పల్లకి సేవ ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. దారి పొడవునా మహిళలు నీళ్లు పోస్తు స్వాగతం పలికారు. మేళా తాళలు భజనసంకీర్తనాలతో పల్లకి సేవ ఆలయానికి చేరుకుంది. అనంతరం చింతలరాయస్వామి వారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ నిర్వహించినారు. భక్తులు భక్తిశ్రద్దలతో స్వామివారిని దర్శించుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భజన మండలి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 06 ఫిర్యాదులు

**నాగర్ కర్నూల్ ఆర్సీ ఏప్రిల్ 22(జనం సాక్షి):**

ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 06 ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. తగు న్యాయం గురించి -02. భూమి పంచాయతీలు -04గా వచ్చాయి.



## కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కుర్తిరావుల చెరువు మాజీ సర్పంచ్

**మల్దకల్ ఏప్రిల్ 22 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని కుర్తిరావుల చెరువు గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు కె.భగవంతు సమక్షంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తిరుపతయ్య ఆధ్వర్యంలో కుర్తిరావుల చెరువు మాజీ సర్పంచ్ లక్ష్మన్నతో గ్రామ బిఆర్ఎస్ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య మాట్లాడుతూ..ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు,జిల్లా ప్రజలకు వరం లాంటివని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుపేదల బడుగు బలహీనర్గాలకు సంబధించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలపరచిన నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి మల్లురవి భారీ మెజార్టీతో గెలిపించుటకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి,మహబూబ్,గోపాల్,పెద్దొడ్డి మాజీ సర్పంచ్ రఘుపతి,కర్ణాకర్ పాల్గొన్నారు. వైఎస్ కిష్టప్ప, మల్లప్ప, ఫోల్ల గౌడ్, వెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ తనయుడు తిమ్మప్ప, పేతూరు, మెకానిక్ మల్దకల్, ఎటిఎం మహేష్, లక్ష్మన్న, సుధాకర్, జి.ఆనంద్, రాజు, సురేష్, మహబూబ్ పాషా కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## కాంగ్రెస్‌లో చేరిన తాటికుంట గ్రామ బిఆర్ఎస్ నాయకులు

**మల్దకల్ ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

గద్వాల పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం తాటికుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ వీరేష్, నాయకులు మధుసూదన్ గౌడ్, సోమన్న, భాస్కర్, ప్రకాశ్, రవికుమార్, నారాయణ తదితరులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో అభ్యర్థి గెలుపుతో పాటు, గద్వాల ప్రాంత అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి రామకృష్ణ, షేక్షవలీ, శ్రీనివాస్ గౌడ్, రాము, జంగం శేఖరయ్య తదితరులు ఉన్నారు.



## భాగ్యలక్ష్మి ట్రేడర్స్ రైస్ మిల్లును ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, ఏప్రిల్ 22 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామ శివారు దగ్గర నిర్మించిన భాగ్యలక్ష్మి ట్రేడర్స్ రైస్ మిల్లును తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు మరియు సంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు శ్రమించి పండించిన వరి ధాన్యంలో ఎలాంటి అవకతవకలు చేయకుండా నిజాయితీగా బియ్యం పట్టాలని రైస్ మిల్ యాజమాన్యానికి సలహా ఇచ్చారు. అదేవిధంగా రైస్ మిల్లు యాజమాన్యానికి వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ యాజమాన్యం మాజీ కల్వరాల గ్రామ సర్పంచ్ హుస్సేన్, పెద్ద వెంకటేష్, ఎం.పీ.టీ.సీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు వల్లభాపురం నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, చిన్నారెడ్డి, వెంకట రాజయ్య, చక్ర వెంకటేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ నరసింహ మరియు కాంగ్రెస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

### ఎమ్మెల్సీ సి. రఘోత్తమరెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి,ఏప్రిల్ 22(జనం సాక్షి)**

ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేసిన ప్రతి ఒక్కరు పదవి విరమణ పొందవలసిందేనని విధి నిర్వహణలో తాము చేసిన సేవలే ఎప్పుడూ గుర్తుండిపోతాయని ఎమ్మెల్సీ సి.రఘోత్తమరెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని బుదేరా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సంగమేశ్వర్ పదవి విరమణ అభినందన సభ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు భీమ్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. వీడ్కోలు సమావేశానికి ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, పిఆర్టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మదన్ గోపాల్,మాజీ అధ్యక్షులు సంగాగౌడ్,మండల మండల విద్యాధికారి దశరథ్ హాజరయ్యారు. ముందుగా పదవి విరమణ పొందిన సంగమేశ్వర్ ను శాలువాతో పూలమాలతో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో పనిచేసిన ప్రతి ఒక్కరికి పదవి విరమణ తప్పదన్నారు. విధి నిర్వహణలో తాము చేసిన సేవలే ఎప్పుడూ గుర్తుండిపోతాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. అనంతరం మండల అధ్యక్షులు చంద్రమౌళి మాట్లాడుతూ గత 3 సంవత్సరాలుగా మండల ఉపాధ్యాయులకు సేవలందించేందుకు మంచి సహకారం అందించారని తెలిపారు. ఉపాధ్యాయులు సంగమేశ్వర్ 27 సంవత్సరాల పాటు ఉపాధ్యాయునిగా సేవలు అందించి, ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులను చేశారని అన్నారు. సంగమేశ్వర్ క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేశారని అతని సేవలను కొనియాడారు. మొదటి నుండి పిఆర్టియూ కార్యకర్త గా, మండల ప్రధాన కార్యదర్శిగా పని చేసి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించారన్నారు. పదవీ విరమణ పొందిన సంగమేశ్వర్ కు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అతని శేష జీవితం సుఖ, సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. మండల అధ్యక్షులు చంద్రమౌళి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చంద్రయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు సంగాగౌడ్, వివిధ మండల బాద్యులు రామకృష్ణారెడ్డి,విట్ఠల్ రెడ్డి,శ్రీనివాస్,వెంకట కృష్ణ,లక్ష్మీనారాయణ, యాదగిరి,తులసిరామ్, విట్ఠల్,మాణయ్య, పి.ఆర్.టి.యు.అభిమానులు, కార్యకర్తలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, స్నేహితులు, బంధు మిత్రులు పాల్గొన్నారు.

# మతోన్మాద, అవకాశ వాద పార్టీలను ఓడించండి




- **సిపిఎం అభ్యర్థిని గెలిపించండి**
- **కొమురవెల్లి మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారంలో**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్**

**కొమురవెల్లి ఏప్రిల్ 22 (జనం సాక్షి)**

పార్లమెంట్ కు జరుగుతున్న ఎన్నికల్లో మతోన్మాద, అవకాశ వాద పార్టీలను ఓడించి నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న సిపిఎం ను గెలిపించాలని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ ప్రజలకు పిలుపునిచ్చారు. సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గారిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం కొమురవెల్లి లో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వలన నిరుద్యోగం, పేదరికం, ఆకలి పెరిగి పోయాయని, అంతేకాకుండా మతోన్మాద విధానాలు అనుసరిస్తూ ప్రజలను విడదీస్తూ దేశ లౌకిక తత్వాన్ని , ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్న మతోన్మాద రాజకీయాలను ఓడించాలని పిలుపునిచ్చారు. దేశం వెనుకబడటానికి కారణమైన కాంగ్రెస్ అవకాశ వాద రాజకీయాలు చేస్తూ ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ గత పది సంవత్సరాలుగా నియంతృత్వం గా వ్యవహరించిందని ఫలితంగా ప్రజలు విస్మరించారని, ఎలాంటి చరిత్ర లేని వ్యక్తులు అభ్యర్థులుగా పోటీ కొస్తున్నారని అన్నారు. నీతి, నిజాయితీ పోరాటాల వారసత్వం కలిగిన సిపిఎం భువనగిరి పార్లమెంటు స్థానంలో పోటీ చేస్తుందని తెలిపారు.ఈ ఎన్నికల్లో మతోన్మాద,అవకాశ వాద రాజకీయాలు చేస్తున్న పార్టీలను తిరస్కరించాలని,పదవుల కోసం పార్టీలను మారి అనైతికంగా వ్యవహరిస్తున్న వారిని చిత్తు గా ఓడించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తాదూరి రవీందర్, అత్తిని శారద, నాయకులు ఆరుట్ల రవీందర్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీతం స్కాలర్ రాఘవేందర్ ఆవులకు పీహెచ్‌డీ

**పటాన్చెరువు ఏప్రిల్ 22(జనంసాక్షి)**



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లోని రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి రాఘవేందర్ ఆవుల డాక్టరేయకు అర్హత సాధించారు. 'మైక్రోవేవ్ అసిస్టెడ్, ఉత్ప్రేరకం-రహిత సంశ్లేషణ, ఇండోలిల్-క్రోమెనో నూతన హైబ్రిడ్ మాలిక్యూల్స్- సిరిడిన్, పేరజోలోన్, క్రోమ్నో అనలాగ్లు, యాంటీ-సుక్రోబయల్ యాక్టినిటీ కోసం వాటి బయోలాజికల్ మూల్యాంకనాలు' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరతాబాబు హరిదాస్యం సోనువారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన ప్రధాన లక్ష్యం నూతన హెటెరో సైక్లిక్ సమ్మేళనాల సంశ్లేషణ, వాటి జీవసంబంధ కార్యకలాపాల మూల్యాంకనమని తెలిసారు. నూతన బహుళ భాగాల ప్రతిచర్యలు అభివృద్ధి చేసి, ఆమోదయోగ్యమైన ప్రతిచర్య విధానం ప్రతిపాదించామన్నారు. సంశ్లేషణ చేసిన ఉత్పన్నాలు వాటి యాంటీమైక్రోబయల్ కార్యకలాపాల కోసం మూల్యాంకనం చేశానుని, డాకింగ్ అధ్యయనాలు నిర్వహించినట్టు తెలిపారు. ఈ సమ్మేళనాలు కొత్త యాంటీ బాక్టీరియల్ ఆవిష్కరణలకు ఉపయోగకరమైన ప్రధాన అణువులుగా ఉపయోగపడతాయని తెలియజేశారు. రాఘవేందర్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్ డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మోతహర్ రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పాపయ్య కుటుంబానికి చేయూతగా రూ.11600/-అందజేత

### అంబేద్కర్ యువజన సంఘం ఔదార్యం



**చిలప్ చేడ్ ఏప్రిల్ 22 (జనం సాక్షి):**
మండలంలోని అజ్జమర్రి గ్రామానికి చెందిన కూని పాపయ్య అనే వ్యక్తి ఆదివారం నాడు రాత్రి అకస్మాత్తుగా మరణించడంతో కుటుంబం పెద్ద దిక్కు కోల్పోయింది. ఈ విషయం తెలుసుకున్న అజ్జమర్రి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాపయ్య ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం ప్రకటించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. అంత్యక్రియల నిమిత్తం రూ.11600/-ల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు మల్లయ్య, సత్యం, బాల్ రాజ్, కృష్ణ, మొగులయ్య, యాదయ్య, విట్టల్, ప్రవీణ్, రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ఫోక్సో కేసులో నేరస్తుడికి 10 ఏళ్లు జైలు శిక్ష, రూ.2000 జరిమానా

**దౌల్తాబాద్ ఏప్రిల్ 22(జనం సాక్షి)**
ఫోక్సో కేసులో నేరస్తుడికి 10ఏళ్లు జైలు శిక్ష, రూ.2000 జరిమానా విధిస్తూ అడిషనల్ డిస్టిక్, సెషన్స్ జడ్జ్ తీర్పు వెల్లడించారు. దౌల్తాబాద్ ఎస్సై శ్రీరామ్ ప్రేమ్ దీప్ తెలిపిన వివరాల ప్రకారం..దౌల్తాబాద్ పరిధిలోని ఒక పౌల్ట్రీ ఫార్మ్ లో మైనర్ బాలిక 15 సం, అమ్మాయిపై నేరస్థుడు కిడ్నాప్ చేసి మానభంగం చేశాడని ఫిర్యాదిరాలు దరఖాస్తు ఇవ్వగా అప్పటి దౌల్తాబాద్ చంద్రశేఖర్ కేసు నమోదు చేయడం అప్పటి తొగట సిఐ రవీందర్ కేస్ పరిశోధన ప్రారంభించి పై నేరస్థుని అరెస్టు చేసి జ్యుడిషియల్ జుడిషల్ రిమాండ్కు పంపించడం అప్పటి సీఐ కమలాకర్ కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టు లో చార్జిస్ట్ వేయడం జరిగింది. అమ్మాయి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై చంద్రశేఖర్, కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈమేరకు నేరస్తుడిని అరెస్టు చేసి జ్యూడిషయల్ రిమాండ్కు పంపారు. కేసు తదుపరి పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న ఏడీజే నేరం రుజువైనందున నేరస్తుడికి 10 సంవత్సరాల జైలుశిక్ష, రూ. 2000 వెలు జరిమానా విధించారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్ లింగం వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుళ్లు లావణ్య, భాస్కర్, రఘు,కోర్ట్ లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ రాజమల్లు, పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ, ఐపీఎస్ మేడం కేస్ ఇన్వెస్టిగేషన్ పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాక్టీస్ కోర్టు నిధులు నిర్వహించి అధికారుల సిబ్బందిని అభినందించారు.

## కనుల పండుగగా పెద్దమ్మ కళ్యాణం

**కొల్చారం ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
మండలం పోతంశెట్టిపల్లిలో గ్రామ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయంలో సోమవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితుల మంథోత్సవరణాల నడుమ పెద్దమ్మ విగ్రహాన్ని ప్రతిష్టించారు. అనంతరం పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవం నిర్వహించారు. గత మూడు రోజులుగా అప్పాజీపల్లి మాజీ సర్పంచ్ గౌడ సంఘం మండల అధ్యక్షులు సునీత వెంకట్ గౌడ్ (గజిని) ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఉండాలని వర్షాలు సకాలంలో పడి బంగారు పంటలు పండాలని ప్రజలకు సేవ



చేసేందుకు తనకు శక్తిని అందించాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంజుల కాశీనాథ్ మాజీ సర్పంచ్ లు గడ్డమీది నర్సింలు నాగరాణి యాదయ్య యాద గౌడ్ ముదిరాజ్ సంఘం సభ్యులు, టిఆర్ఎస్వి జిల్లా నాయకులు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబలి కేంద్రాన్ని ప్రారంబించిన మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్

**సదాశివపేట ఏప్రిల్ 22 (జనం సాక్షి):**
సదాశివపేట పట్టణంలోని లక్ష్మీ కాంప్లెక్స్ వద్ద అంబలి కేంద్రాన్ని సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పార్టీ ముఖ్య అతిథిగా హాజరు అయ్యి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ ఆత్మకూర్ రామా గౌడ్ తన తండ్రి ఆత్మకూరు కిష్టా గౌడ్ జ్ఞాపకార్థం అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రామారావు కొంపల్లి సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ వివిధ పార్టీల నాయకులు శివరాజ్ పాటిల్, సతాని శ్రీశైలం, కలీం, నరసింహ గౌడ్, విజయ్ కుమార్, మల్లేశంగౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ సోదరులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా చేవెళ్ల విట్టల్

**రాయికోడు ఏప్రిల్ 22( జనం సాక్షి)**
మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా ఆత్మ కమిటీ చైర్మన్ చేవెళ్ల విఠల్ ఎన్నికయ్యారు. ఈ మేరకు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, జడ్పీ చైర్పర్సన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డిలు ప్రత్యేకంగా మండల స్థాయి బిఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి విట్టల్ పేరును ప్రకటించారు.



ఇంతకాలం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా పనిచేసిన మహమ్మద్పూర్, గ్రామానికి చెందిన పి బసవరాజ్ పటేల్ కాంగ్రెస్ పార్టీలో చేరడం తో ఈ పదవి కాళీ ఏర్పడింది. ఈమేరకు చేవెళ్ల విఠల్ కు మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. ఈ సందర్భంగా విట్టలు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవినీ కట్టబెట్టిన పెద్దలకు రుణపడి ఉంటానని, జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి విజయానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ ప్రజాప్రతినిదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం

### పటోళ్ల దత్తురెడ్డి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం

**రాయికోడు ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కర్చల్ గ్రామంలో కీర్తిశేషులు పటోళ్ల దత్తురెడ్డి జ్ఞాపకార్థం సోమవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,తెలంగాణ రాష్ట్ర రక్తదాతల సమూహ అధ్యక్షుడు డాక్టర్ బాలు, తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్ లు మాట్లాడుతూ తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని అలాంటి చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన పటోళ్ల మహిపాల్ రెడ్డిని అభినందించడం జరిగింది. రక్తదానానికి ముందుకు వచ్చి చిన్న గ్రామమైన కర్చల్ తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచారని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైన వారు 9492874006 నంబర్కి సంప్రదించాలని అన్నారు.





## వరిగుంతంలో ఘనంగా బోనాల పండుగ

**కొల్చారం ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
మండలంలోని వరిగుంతంలో దుర్గమ్మ, పోచమ్మ దేవాలయాలకు బోనాల పండుగ కార్యక్రమం సోమవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పోతరాజుల ఆటపాటలు, శివసత్తుల పూనకాలు డప్పు చప్పుల నడుమ బోనాలను దుర్గమ్మ పోచమ్మ దేవాలయం దగ్గర కు ఊరేగించారు. అనంతరం దుర్గమ్మ పోచమ్మ దేవాలయాలలో గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవార్లకు బోనాలను సమర్పించారు ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల. సంగం చైర్మన్ చిన్నవరం చిన్నారపు ప్రభాకర్, మాజీ చైర్మన్ బుడాల నర్సింలు, ముదిరాజ్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, నాయకులు ఆది లక్ష్మయ్య ,ముత్యం గారి గోవర్ధన్, చిన్నారపు రమేష్, బూమన్నోళ్ళ శేఖర్, ముదిరాజ్ సంఘం సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా కడగండ్లు మిగిల్చిన వడగండ్ల వాన

**వెల్దుర్తి ఏప్రిల్ 22 (జనం సాక్షి)**
అకాల వర్షాలు అన్నదాతలను నట్టేట ముని సాయి సోమవారం రోజు వెల్దుర్తి మండల వ్యాప్తంగా వడగండ్ల వాన రైతుల పాలిట శాపంగా మారింది ఆరు కాలం కష్టపడ్డ వరికుప్పలు అకాల వర్షానికి తడిసి ముద్దయ్యాయి చర్లపల్లి శేరీల ఉప్పులింగాపూర్ హస్తాల్పూర్ కొప్పులపల్లి గ్రామాలలో వడగండ్లు పడి చేతికి వచ్చిన పంట పూర్తిగా నేలపాలు అయింది రైతులంతా తీవ్ర ఆవేదన చెందుతున్నారు వెంటనే తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని అలాగే నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం కట్టేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు ముఖ్యంగా ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు విషయంలో తీవ్ర జాప్యం జరుగుతుందని చాలా ప్రాంతాల్లో ఇప్పటికీ కొనుగోలు ప్రారంభం కాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కేంద్రానికి వచ్చిన వడ్లను త్రుతగతిన కాంటలు చేయాలని రైతుల డిమాండ్ చేస్తున్నారు




## స్పెక్ట్రా పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 22(జనం సాక్షి)**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తాలో ని ఆదర్శనగర్ కాలనీలో గల స్పెక్ట్రా పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా సర్టిఫికెట్స్ అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పేరెంట్స్ పాల్గొన్నారు.